ప్రజాశక్తి

గురువారం 25 ఏప్రిల్ 2024 8 పేజీలు



తిరుపతి చిత్తూరు

అన్నదానం ట్రస్టుకు రూ .10 లక్షల విరాళం

ప్రజాశక్తి- తిరుపతి సిటి

ఎస్వీ అన్నదానం ట్రస్టుకు బుధవారం రూ.10లక్షల వెయ్యి రూపాయలు విరాళం అందింది. కోల్‌కత్తాకు చెందిన భక్తుడు రాచిత్ పోద్దార్ తిరుపతికి చెందిన తన ప్రతినిధి రాఘవేంద్ర ద్వారా టీటీడీ పరిపాలన భవనంలో ఈవో ఎవి ధర్మారెడ్డికి ఈ విరాళానికి చెందిన డిడిని అందజేశారు. ఈ సందర్భంగా ఈవో దాతలను అభినందించారు.

పాత, కొత్తల కలయిక

- రాజకీయ ముఖ 'సిత్రం'
- రిజర్వుడు స్థానాల్లో కొత్తవారికి చోటు

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్

తిరుపతి, చిత్తూరు జిల్లా రాజకీయ ముఖచిత్రంపైకి ఈసారి కొన్నిచోట్ల కొత్త మొహాలు తెరపైకి వచ్చాయి. పుంగనూరు, పలమనేరు, కుప్పంలలో దశాబ్దాలుగా పెద్దిరెడ్డి, అమరనాథరెడ్డి, నారా చంద్రబాబునాయుడులు శాసిస్తున్నారు. నగిరిలో ఆర్‌కె రోజా, గాలి భానుప్రకాష్‌నాయుడు పాతవారే. జీడీనెల్లూరులో కళత్తూరు కృపాలక్ష్మి నారాయణస్వామి వారసురాలిగా కొత్తగా తెరపైకి వచ్చారు. టిడిపి నుంచి థామస్ తొలిసారే బరిలో నిలిచారు. చిత్తూరులో వైసిపి, టిడిపి నుంచి విజయానందరెడ్డి, గురజాల జగన్మోహన్ ఇద్దరూ కొత్తగా వచ్చారు. చిత్తూరు ఎంపి అభ్యర్థి దుగ్గుమళ్ల ప్రసాద్ రావు ప్రకాశం జిల్లా నుంచి వలసొచ్చారు. పలమనేరులో వెంకటేగౌడ పాతవారే. ఇక పూతలపట్టులో మురళీమోహన్ తొలిసారి పోటీలో ఉన్నారు. పుంగనూరు రామచంద్ర యాదవ్, చల్లాబాబులు నూతనంగా బరిలో దిగారు. తిరుపతి జిల్లాలో తిరుపతి, చంద్రగిరిలో భూమన అభినయ్‌రెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వారసులుగా బరిలో ఉన్నారు. సత్యవేడులో నూకతోటి రాజేష్ కొత్తగా తెరపైకి వచ్చారు. సూళ్లూరుపేటల్లో టిడిపి నుంచి గా నెలవల విజయశ్రీ కొత్తగా పోటీలో ఉన్నారు. ఏదిఏమైనా 'రిజర్వుడు' స్థానాల్లోనే ఎక్కువచోట్ల కొత్తవారు తెరపైకి రావడం గమనార్హం. తిరుపతి ఎంపి అభ్యర్థులు పాతవారే. తొలిసారి పోటీలో ఉన్న వారిని 'ఓటర్లు' ఎంతమందిని అసెంబ్లీలోకి పంపిస్తారో వేచి చూడాల్సిందే. కాంగ్రెస్ అభ్యర్థులు మెజార్టీ కొత్తవారు కావడం గమనార్హం.

నియోజకవర్గ 'అడ్డా'లుగా...

వారసజ 'సామ్రాజ్యాలు'

- ఉమ్మడి జిల్లాలో 10 చోట్ల

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

దశాబ్దాలుగా కొన్ని నియోజకవర్గాలు వారసత్వ రాజకీయ అడ్డాలుగా ఏకఛత్రాధిపత్యంగా ఉన్నాయి. రాజకీయాలు 'సేవ'గా ఉన్నపుడు తాతలు ప్రవేశించారు.. తండ్రుల కాలంలో రాజకీయం వ్యాపారమయమై పోయింది. ప్రస్తుతం తనయుల కాలంలో 'కార్పొరేట్ల' రాజకీయం నడుస్తోంది.. ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక, సాధారణ ఎన్నికల్లో దాదాపు ఎనిమిది నియోజకవర్గాల్లో రాజకీయ వారసులుగా బరిలో దిగడం గమనార్హం. ఒకప్పుడు రాచరిక వ్యవస్థలో వారసత్వం ఉండేది. ఇపుడు రాజకీయంలోనూ అది కొనసాగుతోంది. ఏదిఏమైనా దశాబ్దాలుగా రాజకీయ వారసత్వం కొనసాగుతుండడంతో కొత్తవారికి చోటు లేకుండా పోతోంది. ఇక ఆయా నియోజకవర్గాల్లో సామాన్యులు రాజకీయాల్లో పోటీ చేసే పరిస్థితే లేదు. శ్రీకాళహస్తి, నగరి, పలమనేరు, కుప్పం టిడిపిలోనూ, వెంకటగిరి, జీడీనెల్లూరు, చంద్రగిరి, తిరుపతి, పుంగనూరు వైసిపిలోనూ దశాబ్దాలుగా ఒకే కుటుంబం రాజ్యమేలుతుండటం గమనార్హం.

(వార్త సెంటర్‌స్ప్రెడ్‌లో..)

ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించండి : సిఐటియు

జనరల్‌బాడీలో మాట్లాడుతున్న కందారపు మురళి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: వైసిపి అభ్యర్థి రోజాను ఓడించి, ఇండియా కూటమి బలపరుస్తున్న అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, చిత్తూరు జిల్లా నాయకులు వాడ గంగరాజు పిలుపునిచ్చారు. పుత్తూరు అంబేద్కర్ భవనంలో సిఐటియు జనరల్‌బాడీ సమావేశం పి.భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కందారపు మురళి, వాడ గంగరాజు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చి 46 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా కుదించడం దారుణమన్నారు. ఇటువంటి వినాశకర పాలన సాగిస్తున్న మోడీ ప్రభుత్వానికి టిడిపి, జనసేన, వైసిపిలు వత్తాసు పలుకుతున్నాయన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం సిఐటియు పోరాడుతోందన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో జనాన్ని మోసం చేశారన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్, నాయకులు కేఆర్ సుబ్రహ్మణ్య పెళ్లై, ఎస్ పురుషోత్తం, దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై నందయ్య, యాసిన్ భాష, ధనంజయలు, బాబు, సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రుయాలో నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలి : సిఐటియు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రుయా ఆసుపత్రిలో పేదల వైద్యానికి, వారి పరిరక్షణకు కేటాయించిన కోట్లాది రూపాయల నిధులు దారి తప్పాయని వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రుయా ఆసుపత్రి నిధుల దుర్వినియోగంపై నిజా నిజాలు వెల్లడి చేస్తూ జిల్లా కలెక్టర్ ప్రకటన చేయాలని కోరారు. అధికార పార్టీ జోక్యంతో నిధులు పక్కదారి పట్టాయన్న అంశం తీవ్ర ఆందోళన కలిగించేదని పేర్కొన్నారు. రుయా ఆసుపత్రి కాంట్రాక్టర్ల రికార్డుల్లో ఓ రకంగా, వాస్తవంగా మరో రకంగా చూపుతూ కోట్లాది రూపాయల నిధులను దిగ మింగారన్న ఆరోపణలపై వివరాలు వెల్లడి చేయాలని కోరారు.

రేపు సంస్కృత వర్సిటీ స్నాతకోత్సవం

- ముఖ్య అతిథిగా రానున్న ఉపరాష్ట్రపతి
- రెండు రోజులూ గవర్నర్ తిరుపతిలోనే..

ప్రజాశక్తి - క్యాంపస్

భారత ఉప రాష్ట్రపతి జగ్దీప్ దన్కర్ ఈనెల 26న శుక్రవారం తిరుపతికి రానున్న నేపథ్యంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ 25, 26 తేదీల్లో ఇక్కడే ఉంటారని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉప రాష్ట్రపతి పర్యటనలో చిన్నపాటి లోపాలకు తావివ్వకుండా చూడాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఎస్‌పి కృష్ణకాంత్ పటేల్‌తో కలిసి కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

భారత ఉప రాష్ట్రపతి తిరుమల తిరుపతి పర్యటనలో భాగంగా ఈనెల 26న ఉదయం 10.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని రోడ్డు మార్గంలో 11.25కు తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకుంటారు. మధ్యాహ్నం 12.30కు తిరుమల నుంచి బయల్దేరి సంస్కృత యూనివర్సిటీ చేరుకుని మూడో స్నాతకోత్సవంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30కు తిరుపతి విమానాశ్రయం చేరుకుని తిరుగు ప్రయాణం కానున్నారు. రాష్ట్ర గవర్నర్ ఏప్రిల్ 25న సాయంత్రం

2లో

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు సౌకర్యం

పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ అనుమతి లేదు

జిల్లా ఎన్నికల అధికారి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఉత్తర్వుల మేరకు జిల్లాలో ఎన్నికల విధులలో పాల్గొంటున్న ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకొనే సౌకర్యం కల్పించడం జరుగుతుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం హాల్‌లో డిఆర్ఓ బి.పుల్లయ్య, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఉత్తర్వులమేరకు జిల్లాలో ఎన్నికల విధులలో పాల్గొంటున్న ప్రభుత్వ, ఆర్‌టిసి, బ్యాంక్స్, వివిధ శాఖల ఉద్యోగులు, విభిన్న ప్రతిభావంతులు, 85 సంవత్సరాలు పైబడిన వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకొని సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. మే 13న పిఓ, ఏపిఓ, ఓపిఓలకు పోలింగ్ రోజున వారు నిర్వహించే విధులపై సంబంధిత ఆర్‌ఓలు ద్వారా 3న శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పిఓ, ఎపిఓలు, ఓపిఓలకు ఫారం 12ను ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా వివిధ శాఖల ఉద్యోగులు ఎన్నికల్లో విధుల నిర్వహిస్తున్న వారి పూర్తి వివరాలు సంబంధించి హెచ్ఓడిల నుంచి తెప్పించుకోవడం జరిగిందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

జిల్లా వాసులు చిత్తూరు జిల్లాలోనే పనిచేసే ఉద్యోగులు ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం 12 పొందిన ఉద్యోగులకు 5న సంబంధిత ఆర్ఓల పోస్టల్ బ్యాలెట్ వినియోగించడం జరుగుతుందన్నారు. ఓటర్ స్లిపులు మే 1 నుండి 6వ తేదీ వరకు బిఎల్ఓల ద్వారా ఇంటింటికి వెళ్లి ఓటర్ స్లిపులు అందజేయడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన 9 రకాల గుర్తింపు కార్డులు, ఓటరు ఫొటో గుర్తింపు కార్డు, ఆధార్, పాన్, రేషన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, కరెంట్ బిల్లు, ఉద్యోగి గుర్తింపు కార్డు, ఉపాధి హామీ కార్డు 9 రకాల కార్డులో ఏదైన ఒక్కటీ తీసుకెళ్లి ఓటుహక్కు వినియోగించు కోవచ్చునని తెలిపారు. పోలింగ్ కేంద్రంలోనికి మొబైల్ ఫోన్ తీసికెళ్లారాదని తెలిపారు. ఎలక్షన్స్ సెల్ నుండి ఉమాపతి, బిజెపి నుండి అట్లూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నుండి పరదేశి, సిపిఎం నుండి గంగరాజు, వైఎస్ఆర్సిపి నుండి ఉదయ్ కుమార్, టిడిపి నుండి వి. సురేంద్ర కుమార్, కోదండ యాదవ్, ఆమ్‌ఆద్మీ పార్టీ నుండి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

రేపు సంస్కృత వర్సిటీ స్నాతకోత్సవం

తిరుపతి చేరుకుని బస చేస్తారు. 26న ఉప రాష్ట్రపతికి స్వాగతం పలికి, బర్డ్ ఆస్పత్రి, శ్రీ పద్మావతి చిల్డ్రన్ హార్ట్ సెంటర్‌లను సందర్శిస్తారు. ఉపరాష్ట్రపతికి వీడ్కోలు అనంతరం విజయవాడకు తిరుగు ప్రయాణమవుతారు. అదనపు ఎస్పీ వెంకట్రావు, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఏఎస్పీ లు కులశేఖర్, డిసిహెచ్ఎస్ ఆనంద మూర్తి, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, డిఈఓ శేఖర్ పాల్గొన్నారు.

67 మందికి బంగారు పతకాలు : వీసీ జిఎస్ఆర్ కృష్ణమూర్తి

సంస్కృత వర్సిటీ వీసీ ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి విలేకరులతో మాట్లాడుతూ విశ్వ విద్యాలయం సెంట్రల్‌యూనివర్సిటీ హోదా పొందిన తరువాత మూడో స్నాతకోత్సవమని తెలిపారు. భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ స్నాతకోత్సవాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. పూర్వపు ఎన్నికల అధికారి ఎన్‌జగోపాలస్వామి ముఖ్య అతిథిగా రానున్నారు. విశిష్టాతిథిగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, తిరుపతి యొక్క డైరెక్టర్ ప్రొ.సంతను భట్టాచార్య విచ్చేయనున్నారు. 67 మందికి బంగారు పతకాలను, 47 మందికి పిహెచ్‌డిలను ప్రదానం చేయనున్నారు. 580 మందికి డిగ్రీ పట్టాలను ప్రదానం చేస్తారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం యొక్క ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్జే రమాశ్రీ, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా.కె.సాంబశివమూర్తి, ఎ.పి.ఆర్.ఓ డా.కనపాల కుమార్, డా.బుల్టీదాస్ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఏపి ఎన్‌జీవో అధ్యక్షులు రాఘవులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఏపి ఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు రాఘవులు బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోస్టల్ బ్యాలెట్ గడవు ఈనెల 26వ తేదీ వరకు అవకాశం కల్పించారన్నారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పోలీసులు ఎన్నికల కమిషన్ కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనేలా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాములోరి కళ్యాణం

ప్రజాశక్తి- సోమల: శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన సోమల పంచాయతీ పరిధిలోని యోగాభిరామస్వామి వారి ఆలయం, గన్నావారిపల్లెలోని కోదండ రామస్వామి వారి ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వాహకులు నిర్వహించారు. గన్నవారిపల్లెలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కల్లూరుకు చెందిన శిరీష, ఆదర్శ్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని భక్తులు స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి వచ్చి కన్నుల పండుగగా జరిగిన కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి పులకించారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేశారు.

ప్రభుత్వ పాఠశాలలే ముద్దు...

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. బుధవారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు చౌడేపల్లిలోని నేతాజీ నగర్‌లో పిల్లలను చేర్పించాలని కోరుతూ కరపత్రాలతో ఇంటింటికి తిరిగారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయులతో ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుందన్నారు. అంతేకాకుండా అధునాతన పరికరాలు డిజిటల్ విద్య, మధ్యాహ్న సమయంలో పౌష్టికాహారం అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయన్నారు. పిల్లలను ప్రభుత్వ బడులకే పంపించి బలోపేతం చేయాలని వారు కోరారు. ప్రధానోపాధ్యాయుడు రమణయ్య, ఉపాధ్యాయులు జగన్మోహన్ రెడ్డి, హరినాథ్, శంకరయ్య, రమేష్ పాల్గొన్నారు.

6వ రోజూ కొనసాగిన నామినేషన్ దాఖిలు

చిత్తూరు జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు - 2024కు సంబంధించి జిల్లాలో 6వ రోజు 63 నామినేషన్ల దాఖలు అయిందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గాల వారీగా 6వ రోజు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన వివరాలను వెల్లడించారు.

చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం

1. ఆర్. భూలక్ష్మి - పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా
2. దగ్గుమల్ల ప్రసాద రావు - టిడిపి
3. యు గణపతి- విడుదలై చిరుతైగల్ కక్షి పార్టీ
4. దగ్గుమల్ల రాదే- టిడిపి
5. ఎం.జయకర్- స్వతంత్ర్య అభ్యర్థి
6. ఎస్.రవి -స్వతంత్ర్య అభ్యర్థి
7. కే.మునికృష్ణ- స్వతంత్ర్య అభ్యర్థి
8. టి.విజయకుమార్- బిఎస్‌పి

పుంగనూరు

1. జీ.మురళి మోహన్- ఐఎన్‌సి
2. జి.నంద కుమార్ - ఐఎన్‌సి
3. జి.రామయ్య - స్వతంత్ర్య అభ్యర్థి
4. ఐ.నాగేశ్వర రావు -పిరమిడ్ పార్టీ అఫ్ ఇండియా
5. బి.గోపాల్ - స్వతంత్ర్య అభ్యర్థి
6. వి.సురేష్- బిఎస్‌పి
7. కేఎస్.అన్వర్ బాష- సోసియల్ డెమొక్రటిక్ పార్టీ అఫ్ ఇండియా

నగరి

1. ఆర్‌కే.రోజా- వైఎస్ఆర్‌సిపి
2. వై.నాగూర్ - బిఎస్‌పి
3. ప్రభాకర్ రెడ్డి- ఐఎన్‌సి
4. షిరిడి సాయిరాం గట్టు- జై భారత్ నేషనల్ పార్టీ-
5. పి.రాకేశ్ రెడ్డి- ఐఎన్‌సి
6. పిడి నారాయణ స్వామీ మొదలి- స్వతంత్ర్య అభ్యర్థి
7. ఎ.చిట్టిబాబు- నీతి నిజాయితి పార్టీ
8. ఆర్‌కే.సెల్వమణి- వైఎస్ఆర్‌సిపి
9. ఎ భానుప్రకాష్- జాతీయ జనసేన పార్టీ

గంగాధర నెల్లూరు

1. పి భాస్కర్- బిఎస్‌పి
2. బి ఎస్ జయప్రకాశ్- ఐఎన్‌సి
3. యు పద్మనాభం- స్వతంత్ర అభ్యర్థి
4. సి శేఖర్- జై భారత్ నేషనల్ పార్టీ
5. వడింగాడు నీడి- టిడిపి
6. పి మధు - స్వతంత్ర అభ్యర్థి
7. కే కరుణ శ్రీ - స్వతంత్ర అభ్యర్థి
8. పి.రవి కుమార్-టిడిపి
9. వి మునసామి థామస్- టిడిపి

చిత్తూరు

1. డాక్టర్ బికే.రమణ రెడ్డి -అఖిల భారతీయ జన్ సంఘ్
2. జిసి.జగన్మోహన్- టిడిపి
3. కే.ప్రభాకర్ రెడ్డి - స్వతంత్ర అభ్యర్థి
4. పి.ముద్దు కృష్ణ - స్వతంత్ర అభ్యర్థి
5. కేఎం.విజయ్ కుమార్- స్వతంత్ర అభ్యర్థి
6. బి.లోకనాథం- బిఎస్‌పి
7. వి.సరిత- సమాజ్వాది
8. జి.టికారాం- ఐఎన్‌సి
9. వి తేజేష్- స్వతంత్ర అభ్యర్థి
10. ఎ.కుమార్ -బిఎస్‌పి

పూతలపట్టు

1. కే.నాగేశ్వర - బి ఎస్ పి
2. సి.ప్రవీణ్ కుమార్- స్వతంత్ర అభ్యర్థి
3. ఆర్.రాజా- స్వతంత్ర అభ్యర్థి
4. కేవి.సాయి మోహన్- అఖిల భారతీయ జన్ సంఘ్
5. టిఎన్ఆర్.నవీన్- ఆల్ ఇండియా మహిళా ఏమ్పవర్మేంట్ పార్టీ

పలమనేరు

1. బి.శివశంకర్- ఐఎన్‌సి
2. ఎస్.ఉష - ఐఎన్‌సి

కుప్పం

1. గోవిందప్ప- విడుదలై చిరుతైగల్ కక్షి పార్టీ
2. వెంకట రామరెడ్డి పార్థసారథి రెడ్డి - స్వతంత్ర అభ్యర్థి
3. ఎ. గోవిందరాజులు- ఐఎన్‌సి
4. సురేంద్ర కుమార్ - స్వతంత్ర అభ్యర్థి
5. ఎన్.చంద్రబాబు నాయుడు- టిడిపి
6. కేఆర్‌జే.భరత్- వైఎస్ఆర్‌సిపి
7. జీ తిమ్మరాయప్ప- స్వతంత్ర అభ్యర్థి

తిరుపతి జిల్లాలో ఆరవ రోజు 67 నామినేషన్ల దాఖలు

సార్వత్రిక ఎన్నికలు - 2024 కు సంబంధించి జిల్లాలో ఆరవ రోజు 67 నామినేషన్లు అందాయని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.00 గంటలకు ప్రారంభమయిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మధ్యాహ్నం 3.00 గంటల వరకు కొనసాగిందన్నారు. నియోజకవర్గాల వారీగా ఆరవ రోజు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన వివరాలను వెల్లడించారు.

తిరుపతి పార్లమెంటు నియోజకవర్గంకు 8 మంది నామినేషన్లు

గూడూరు- 6, సూళ్ళూరుపేట-6, వెంకటగిరి -5, చంద్రగిరి - 13, తిరుపతి- 13, శ్రీకాళహస్తి-6, సత్యవేడు-8 నామినేషన్లు దాఖలయ్యాయి.

డిఎంఅండ్ హెచ్ఓ ఉద్యోగ బాధ్యతలు స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న డిఎంఅండ్‌హెచ్ఓ ప్రభావతిదేవి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆరోగ్య సమస్యలతో సుదీర్ఘకాలం వ్యక్తిగత సెలవు పెట్టిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ప్రభావతిదేవి బుధవారం తిరిగి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపధ్యంలో ప్రజలు అరోగ్య సూత్రాలను పాటించి వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఓఆర్ఎస్‌ను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: నగరి మండలం మహిళా మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మోహన్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని, వినియోగించుకోవాలని అన్నారు. నగరి మండలం 100 శాతం ఓటింగ్ జరిగేలా మన మహిళా సంఘాలు అవగాహన కల్పించాలని తెలిపారు. మే10వ తేదీ వరకు కూడా గ్రామాల్లో మహిళా సంఘసభ్యులు ఓటింగ్ ఆవశ్యకతను తెలియజేయాలన్నారు. సిసిలు, సంఘమిత్రలు, అకౌంటెంట్ పాల్గొన్నారు.

ఆటో నుంచి పడి బాలికకు గాయం

ప్రజాశక్తి -సోమల: ఆటో నుంచి కింద పడి బాలిక గాయాల పాలైన సంఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. మండల కేంద్రమైన సోమల పంచాయతీ రాజీవ్ నగర్ కాలనీ- దిడ్డివారిపల్లి గ్రామాల మధ్యలో పుంగనూరు తిరుపతి మార్గం ప్రధాన రహదారిపై పెద్ద గొయ్యి వుంది. పుంగనూరు నుండి సోమల వైపు వస్తున్న ప్యాసింజర్ ఆటో రోడ్డుపై ఉన్న గుంతను గుర్తించక ఆటో ఎడమవైపు చక్రం గుంతలో దిగడంతో వెంటనే ఆటో బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న సోఫియా (11) ఒక్కసారిగా రోడ్డుపై పడడంతో కాలు విరిగింది. ఆ బాలికను సోమల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మదనపల్లి ఏరియా ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తీసుకెళ్లినట్లు సమాచారం. కాగా రోడ్డుపై ఉన్న గుంత కనిపించక పోవడంతో తరచూ ఆ ప్రాంతంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల ఓ పాత్రికేయుడు ద్విచక్ర వాహనంలో వెళుతూ గుంతలో ముందు చక్రం దిగడంతో బ్యాలెన్స్ చేసి ప్రమాదానికి గురికాకుండా జాగ్రత్తపడ్డాడు. ఎన్నో ప్రమాదాలు గుంత వల్ల ఎదురవుతున్నా ఆర్అండ్బి అధికారులు గానీ పంచాయతీ వారు గానీ కనీసం సూచిక బోర్డు ఏర్పాటు చేయకపోవడం గమనార్హం.

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలిక

స్వతంత్ర అభ్యర్థి రమేష్ బాబు నామినేషన్

ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడు అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా యాతాటి రమేష్ బాబు నామినేషన్ పత్రాలను బుధవారం దాఖలు చేశారు. విశాఖపట్నం పెందుర్తి సుజాతనగర్లో నివసిస్తున్న యాతాటి రమేష్ బాబు బుధవారం ఉదయం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తన అనుచరులు నలుగురితో కలిసి సత్యవేడు తహశీల్దారు కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం తమ నామినేషన్ పత్రాలను నియోజకవర్గ ఎన్నికల అధికారి నరసింహులు, సహాయక ఎన్నికల అధికారి రామాంజనేయులుకు సమర్పించారు. నామినేషన్ దాఖలు ప్రక్రియలో గుర్తింపు పార్టీలను తలదన్నేటట్టు జనం అధికంగా తరలివచ్చారు. ఉదయం 9 గంటల నుంచి మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఓటర్లు సత్యవేడు పట్టణం శ్రీకాళహస్తి మార్గంలోనే సాయిబాబా గుడి వద్దకు చేరుకున్నారు.మధ్యాహ్నం 12 గంటలకు సాయిబాబా గుడి పరిసర ప్రాంతాల్లో జనంతో కిక్కిరిసిపోయింది. అనంతరం స్వతంత్ర అభ్యర్థి రమేష్ బాబు తమ కుటుంబ సభ్యులు అనుచరులతో సాయిబాబా గుడి వద్దకు చేరుకున్నారు.

నామినేషన్ దాఖలు చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి రమేష్‌బాబు

పూజలు నిర్వహించిన తర్వాత ఆశేష జనంతో ర్యాలీ నిర్వహించారు. డప్పు వాయిదాల మధ్య అభ్యర్థి రమేష్ బాబు నేతాజీ రోడ్డు మీదుగా వైయస్సార్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ నుంచి తహశీల్దారు కార్యాలయానికి వెళ్లి అభ్యర్థి రమేష్ బాబు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ దాఖలు ప్రక్రియ ముగియగానే మీడియా సమావేశంలో స్వతంత్ర అభ్యర్థి రమేష్ బాబు మాట్లాడుతూ సత్యవేడుతో తనకు అనుబంధం వుందని ఇక్కడ మిత్రుల ద్వారా తెలుసుకుంటూ ఉంటానన్నారు. తాను ఎంటెక్ ఇంజనీరింగ్ పూర్తి చేసి దుబాయ్‌లో కొంతకాలం పని చేసి 2017లో భారతదేశానికి వచ్చానన్నారు. తాను ఇప్పటికే కొన్ని కంపెనీలు నిర్మించి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నానని ఆయన గుర్తు చేశారు. సేవ చేయాలన్న తపన ఉన్నందు వల్లే ఇక్కడ పోటీ చేస్తున్నానని తెలిపారు. ఆదరించి గెలిపిస్తే ఈ ప్రాంతంలో కొన్ని కంపెనీలు నిర్మించి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామన్నారు. తాను చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడుస్తానన్నారు. తన నామినేషన్ దాఖలలో మండుటెండను లెక్కచేయక ప్రజలు వేచి ఉన్నందుకు ఆయన కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకుడు ఈశ్వరయ్య, ప్రజలు పాల్గొన్నారు.

మరమ్మతుకు గురైన తాగునీటి బోరు

ఐదు రోజులుగా నీళ్లు లేవు..!

- మరమ్మతుకు గురైన బోరు మోటారు - స్పందించని అధికారులు

ప్రజాశక్తి -తవణంపల్లి : ఐదు రోజులుగా పలు గ్రామాల్లో నీళ్ల సరఫరా కావడంలేదు. ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందనా లేదు. దీంతో ఆయా గ్రామస్తులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎగువ తడకర, ఎగువవెంకటాపురం, జయనగరంలో గ్రామస్తులు గ్లాసు నీరు లేకుండా అల్లాడుతున్నారు. వెంకటాపురం గ్రామంలో రెండు చేతి బోర్లు వున్నాయి. జయనగరం గ్రామంలో రెండు చేతి బోర్లు ఉన్నాయి. ఎగువతడకర గ్రామంలో ఒక చేతి బోరు ఉంది. వెంకటాపురం గ్రామంలో బోరు మోటారు కాలిపోవడం వల్ల బోరు నుండి పంపు మోటారు పైపులు తీసివేశారు. పంపు మోటారు, పైపులు, బోర్ స్టార్టర్ కాలి పోయాయి. ఎవరూ ముందుకు రాకపోవడంతో తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. వెంకటాపురంలో మరొక రాములు గుడి వద్ద వున్న బోరుకు పైపులు లేవు. జయనగరం ఉన్న బోరుకు స్టార్టర్ కాలిపోవడం వల్ల దాన్ని సరి చేయడానికి అధికారులు ముందుకు రావడం లేదు. ఎగువతడకర బోరుకు నూతనంగా ఏర్పాటు చేశారు. కొత్త మోటరు, కొత్త పైపులు, కొత్త స్టాటరు, కొత్త వైరు కానీ ఈ బోరుకు అమర్చలేదు. కరెంటు లేని కారణంగా బోరు నిరుపయోగంగా వుంది. వెంకటాపురంలో రాములు గుడి దగ్గర వున్న బోరులో నీళ్లు పుష్కలంగా వుంది. కరెంటు సర్వీసు కూడా వుంది. అక్కడ బిగించకుండా ఎగువతడకరలో కరెంటు సర్వీస్ లేని చోట బిగించారు. గ్రామం సర్పంచును ప్రశ్నిస్తే రిపేర్ అయిన బోర్లను తనకు తెలియకుండా ఎవరు తీశారు? అని ప్రశ్నించడం గమనార్హం. సంబంధిత అధికారులు వేసవిని దృష్టిలో వుంచుకుని బోరు మోటారుకు మరమ్మతులు చేసి తాగునీటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

బోను నుంచి తీసివేసి పైపులు..

జాతీయ రహదారికి మోక్షం ఏదీ?

- ప్రమాదకరంగా గుంతలు
- ఆందోళనలో వాహన చోదకులు

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: మూడేళ్లకు పైగా రోడ్ల మరమ్మతుల విషయం పట్టించుకునే దిక్కు లేకపోవడంతో నారాయణ వనం, పిచ్చాటూరు, నాగలాపురం , వరదయ్యపాలెం మీదగా వెళ్లే పుత్తూరు –చెన్నై జాతీయ రహదారిలో వాహనదారులు పడుతున్న అవస్థలు వర్ణనాతీరం.. ప్రధానంగా రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న రోడ్లు అధ్వానంగా మారాయి. ప్రభుత్వం దృష్టికి ఈ సమస్య ను పలుమార్లు తీసుకువెళ్లినా ఫలితం శూన్యమని వాహనదారులు వాపోతున్నారు. ప్రధానంగా సత్యవేడు నియోజకవర్గం పరిధిలోని నారాయణవనం, పుత్తూరులోని చెన్నై జాతీయ రహదారి రోడ్డు దుస్థితికి చేరింది. ఈ కారణంగా ఆంధ్ర – తమిళనాడు రాష్ట్రాల సరిహద్దు రోడ్డులో వెళ్లే వాహనదారులు పలు ఇబ్బందులు పడు తున్నారు. దీనికి తోడు శ్రీ సిటీలోనే వివిధ పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులు సైతం ఈ రోడ్డు మార్గం లోనే ఎక్కువగా రాక పోకలు సాగిస్తున్నారు. మరమ్మతులు లేకపోవడంతో మోకాలు లోతులో గుంతలు పడిపోవడం, కొన్ని కీలక మలుపులు వద్ద రోడ్డు అధ్వాన స్థితికి చేరుకుంది.

పడితే పుత్తూరు కట్టే..!

వర్షాకాలంలో ఈ రోడ్డు మీద ఉన్న గుంతలు తెలియక అనేక మంది ప్రమాదాలకు గురి అవుతున్నారు. నారాయణవనం, పాలమంగళం, పిచ్చాటూరు, నాగలాపురం, వరదయ్యపాలెం, సత్యవేడు ప్రాంతాల నుంచి నిత్యం వందల సంఖ్యలో ఈ రోడ్డు మీదే రాకపోకలు సాగిస్తున్నారు. గుంతల్లో పడితే కాలు, చేయి విరిగి పుత్తూరు కట్టు కట్టుకొని సుమారు నెలరోజులు పాటు ఇంటి వద్ద ఇబ్బందులు పట్టేవారు అనేక మంది ఉన్నారు. అంతే కాక ప్రాణాలు కోల్పోయి ఇంటికి దిక్కు లేక ఉన్నవారూ ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యే, అధికారులు స్పందించి యుద్ధ ప్రతిపదికన ఈ రహదారికి మరమ్మతులు చేయాలని పలువురు గ్రామస్తులు, వాహన చోదకులు కోరుతున్నారు.

చేతి బోరుకు మరమ్మతులు చేయరూ..?

- పట్టించుకోని అధికారులు - తాగునీటికి గ్రామస్తుల ఇక్కట్లు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :

రూరల్ మండలంలోని తడుకు పంచా యతీ తడుకు గ్రామంలో తాగునీటి చేతిబోరు మరమ్మతుకు గురైంది. బోరు చుట్టు పక్కల చెట్లు ముళ్ల పొదలు దట్టంగా పెరిగాయి. మరమ్మతులు చే యాలని గ్రామ ప్రజలు పలుసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా బోరుకు ఎలాంటి మరమ్మతులు చేయ కుండా వదిలేశారు. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు స్పందించి బోరు చుట్టుపక్కల వు న్న చెట్లను తొలగించి ఉప యోగం లోకి తీసుకొచ్చి స్థానికు ల కు తాగునీటి కష్టాలు లేకుండా చేయాలని పలువురు కోరుతున్నారు.

మరమ్మతుకు గురై నిరుపయోగంగా వున్న చేతి బోరు

7వ అదనపు జిల్లా జడ్జి, గూడూరు వారికోర్టులో
జి.వో.పి.నెం.16/2024

1. షేక్ ఆలియా, తండ్రి షేక్ గౌస్, ముస్లిం, వయస్సు 16 సం॥ మైనర్, రెప్రజెంటెడ్ బై గార్డియన్ 3వ పిటిషనరు.
2. షేక్ లతీఫ్, తండ్రి గౌస్, ముస్లిం, వయస్సు 19 సం॥
3. షేక్ షాహినా బేగం, భర్త లేట్ షేక్ గౌస్, ముస్లిం, వయస్సు 37 సం॥ డోర్ నెం.204-, ఎగువవీరారెడ్డిపల్లి వీధి **...పిటిషనర్లు**

వర్సస్

నిల్ **...రెస్పాండెంట్లు**

జనరల్ నోటీస్

పై పేర్కొన్న పిటిషనుదారులు క్రింద చూపబడిన షెడ్యూల్ దాఖలా ఆస్తిని సందిరెడ్డి సుభాషిణి తండ్రి హజరత్తయ్యకు అమ్మదలచినారు. మొదటి పిటిషనరు మైనరు అయినందు వలన వారి భాగ దామాషా అమ్ముటకు అనుమతి కొరకు పై కోర్టు నందు పిటిషను దాఖలు చేసి యున్నారు. కావున ఎవరికైనను ఆక్షేపణలు ఉన్న యెడల తేది:09.05.2024 ఉ॥10:30 గం॥లకు పై కోర్టు నందు తగు ఆధార పత్రములతో హాజరు కావలసినది.

ఇట్లు
పి.వి.సాయికుమార్ రెడ్డి
పిటిషనరు తరపు న్యాయవాది, గూడూరు.

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
గురువారం 25 ఏప్రిల్ 2024

సార్వత్రిక రణభేరి

జనసందోహం నడుమ ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు నామినేషన్

- భారీగా తరలివచ్చిన శ్రేణులు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: టీడీపీ ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు నామినేషన్ ప్రక్రియ అట్టహాసంగా జరిగింది. చిత్తూరులో భారీ ర్యాలీ అనంతరం ఆయన నామినేషన్ పత్రాలను జిల్లా ఎన్నికల అధికారి షన్మోహన్‌కు అందజేశారు. బుధవారం ముందుగా చిత్తూరు నగరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆ తరువాత భారీగా తరలివచ్చిన జన సందోహంతో కలిసి ర్యాలీగా నగరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం దగ్గుమళ్ళ ప్రసాదరావు విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికి ఐదుగురు అసెంబ్లీ అభ్యర్థులతో కలిసి నామినేషన్ వేశామమన్నారు. ప్రతి చోటా అత్యధిక సంఖ్యలో ప్రజలు హాజరవుతున్నారని, విశేష స్పందన చూస్తుంటే ఎన్డీఏ కూటమికి అత్యధిక అత్యధిక మెజార్టీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టు, లోకేష్ బాబు పాదయాత్ర, భువనమ్మ నిజం గెలవాలి యాత్ర ప్రజలలో టిడిపి గ్రాఫ్ పెంచిందన్నారు. టిడిపి, బిజెపి, జనసేన కలయికతో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపు నల్లేరు మీద నడకేనన్నారు. ఏడు అసెంబ్లీలు, పార్లమెంటు గెలిపించి చంద్రబాబుకు కానుకగా ఇస్తామన్నారు. స్టార్ క్యాంపెనర్లు వస్తున్నారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ నందమూరి బాలకృష్ణ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ స్టార్ క్యాంపెనర్లుగా ప్రచారానికి వస్తారన్నారు. 1981-83లో బాలకృష్ణ తను కలిసి చదువుకున్నామని చిత్తూరు ఎన్నికల ప్రచారానికి రావాలి ఆహ్వానించగా బాలయ్య వస్తానని హామీ ఇచ్చారని దగ్గుమళ్ళ తెలిపారు. ఇప్పుడు ఎన్నికలు జరిగినా టిడిపి గెలుస్తుందన్నారు. ప్రచారానికి ఇంకా చాలా రోజులు ఉన్నాయని ఈ రోజులు మెజార్టీ పెంచుకోవడానికి ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్‌మోహన్, చిత్తూరు పార్లమెంటు పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్యే సికే బాబు, మాజీ ఎమ్మెల్యే మనోహర్, మాజీ మేయర్ హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, నాయకులు బాలాజీ, చంద్రప్రకాష్, రిటైర్డ్ ఎస్పీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు, గురజాల జగన్మోహన్

నామినేషన్ వేస్తున్న దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు

కోలాహలంగా కుప్పంలో భరత్ నామినేషన్

● **భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు**

ప్రజాశక్తి-శాంతిపురం: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కుప్పం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా కేఆర్‌జె భరత్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్‌కు భారీగా వైసీపీ శ్రేణులు తరలివచ్చారు. కుప్పంలో కోలాహలం కనిపించింది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి రెడ్డప్ప, పలమనేరు ఎమ్మెల్యే వెంకట గౌడ, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ జెడ్పీ చైర్మన్ సుబ్రహ్మణ్యం రెడ్డి హాజరయ్యారు. స్థానిక వైసీపీ కార్యాలయం నుంచి ఎన్నికల అధికారి కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లారు. పెద్ద ఎత్తున అభిమానులు రావడంతో కుప్పం పురవీధులన్నీ జనంతో కిక్కిరిశాయి. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులకు తన నామినేషన్ పత్రాలను భరత్ అందజేశారు. అనంతరం అభిమానులను ఉద్దేశించి భరత్ ప్రసంగించారు. తనను బలపరుస్తూ తనపై అభిమానంతో వేల సంఖ్యలో వచ్చిన ప్రజలను అభిమానులను చూస్తుంటే తాను గెలవడం ఖాయమని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్యకర్తలు అభిమానులు మరింత కృషిచేసి ప్రజల్లో వైసీపీపై ఉన్న అభిమానాన్ని ఓట్ల రూపంలో మలిచి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా రెడ్డప్పను గెలిపించాలని అభ్యర్థించారు.

ర్యాలీగా నామినేషన్‌కు వెళుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి భారత్

పోటాపోటీగా 6వ రోజు నామినేషన్లు

చిత్తూరు జిల్లాలో 63

ప్రజాశక్తి-యంత్రాంగం: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో 6వ రోజు 63నామినేషన్ల దాఖలు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. షన్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గాల వారీగా 6వ రోజు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన వివరాలను వెల్లడించారు. పార్లమెంటు స్థానానికి 08 నామినేషన్లు, 7నియోజకవర్గ స్థానాలకు సంబంధించి 55 నామినేషన్లు దాఖలైనట్లు పేర్కొన్నారు.

తిరుపతి జిల్లాలో 67

ప్రజాశక్తి-యంత్రాంగం: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఆరవ రోజు 67నామినేషన్లు అందాయని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గాల వారీగా ఆరవ రోజు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన వివరాలను వెల్లడించారు. ఎంపీ స్థానానికి 8మంది, అసెంబ్లీ స్థానాలకు 59మంది నామినేషన్‌లు దాఖలు చేసినట్లు పేర్కొన్నారు.

అభినయ్‌కి ఓటేయండి: భూమన

ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే భూమన

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుపతి ఎమ్మెల్యేగా భూమన అభినయ్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి కోరారు. బుధవారం 36వ డివిజన్‌లో కార్పొరేటర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, ఖాదర్ బాషా, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న చోటే రాబట్టుకోవాలి

● **మరో 15రోజులు కీలకమైనవి..**
● **కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి అమరనాథ్**

ప్రజాశక్తి-గంగవరం: గత ఎన్నికల్లో ఎలాగైతే టీడీపీ అధికారాన్ని కోల్పోయామో విజయాన్ని తిరిగి రాబట్టుకోవడానికి ప్రతి కార్యకర్తా సైనికుడిలా పనిచేయాలని మాజీ మంత్రి, పలమనేరు అభ్యర్థి అమరనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం వీకోట మండలంలో పార్టీ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. మరో 15రోజులు అత్యంత కీలకమైనవని, ఆత్మీయులంతా ఏకమై వ్యూహాత్మకంగా వ్యవహరించాలని కోరారు. టీడీపీ అధికారం చేపడితే ప్రజలకు జరగబోయే మేలు, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో వివరించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా అధికార పక్షంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ఓటు రూపంలో టీడీపీ వైపు మలుచుకోవడానికి బాధ్యత తీసుకోవాలని సూచించారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. అధికారంలోకి వచ్చాక కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. నాయకులు రంగనాథ్, రామచంద్ర నాయుడు, ధీరజ్, శబరీష్, జనార్ధన్ రెడ్డి, ఈశ్వర్ గౌడు, రాము, గౌస్ పీర్, విశ్వనాథ్, రామ్మూర్తి ఆచారి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అమరనాథ్‌రెడ్డి

చిత్తూరు ఎన్నికల అబ్జర్వర్‌ల ఫోన్ నెంబర్‌లు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లాలోని పార్లమెంటు, 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు కేంద్ర ఎన్నికల సంఘం అబ్జర్వర్‌లను నియమించింది. జిల్లాలో ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను ఎన్నికల అబ్జర్వర్లకు తెలిపేందుకు సంబంధిత ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఫోన్ నెంబర్‌లు ఇవే..

చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం – ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ – శంకర్ ప్రసాద్ శర్మ, ఫోన్ నెంబర్: 9281448308

నగరి అసెంబ్లీ, జి.డి. నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు – జనరల్ అబ్జర్వర్ – కైలాశ్ వాంఖడే, ఫోన్ నెంబర్: 9281448305

చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం అసెంబ్లీ నియోజకవర్గాలకు –జనరల్ అబ్జర్వర్ – ఎం.డి షాధిక్ అలం, ఫోన్ నెంబర్: 9281448302

పుంగనూరు, నగరి, జి. డి నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు – ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ – ఎస్. శ్రీనివాస్ ఖన్నా, ఫోన్ నెంబర్: 9281448307

చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం అసెంబ్లీ నియోజకవర్గాలకు – ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ – రోహన్ ఠాఖుర్, ఫోన్ నెంబర్: 9281448306

జీడీ నెల్లూరులో టిడిపి తరపున మరో నామినేషన్

ప్రజాశక్తి-వెదురుకుప్పం: టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా గ్యాస్ రవికుమార్ బుధవారం నామినేషన్ దాఖ లు చేశారు. ఎన్నికల అధికారి వెంకట శివకు సహ చరులతో కలిసి నామినేషన్ పత్రాలను అందిం చారు. అదేవిధంగా టీడీపీ అభ్యర్థి డాక్టర్ థామస్ సోదరుడు నిధి మరో నామినేషన్ వేశారు. అనం తరం రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకే నామినేషన్ దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు.

రాజ్యాంగ ద్రోహి మోడీని వీడండి

● **టిడిపి, జనసేన, వైసీపీలకు సిపిఎం హితవు**

ప్రజాశక్తి-సత్యవేడు: రాష్ట్రంలోని టీడీపీ, జనసేన, వైసీపీలు రాజ్యాంగ ద్రోహి నరేంద్ర మోడీని విడిచి పెట్టాలని సీపీఎం నేతలు హితవు పలికారు. సత్యవేడులో బుధవారం నిర్వహించిన సిపిఎం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ మోడీ దేశంలో మత ప్రాతిపదికంగా ఓట్లు సంపాదించాలనే ఉద్దేశంతో మతతత్వాన్ని రెచ్చగొట్టే విధంగా దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారన్నారు. అతనిపై ఎన్నికల కమిషన్ ఎలాంటిది చర్యలు తీసుకోకుండా మీనమేషాలు వేస్తా ఉందన్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకే సిగ్గుచేటు, రాజ్యాంగ హక్కులను కాలరాసే విధంగా భావించవలసి ఉందన్నారు. మన రాష్ట్రంలో ఈ ఎన్నికలలో వీరితో జతకట్టిన టిడిపి, జనసేన ప్రజలకు జవాబు చెప్పవలసి ఉందని వ్యాఖ్యానించారు. ఇదేవిధంగా వైసీపీ కూడా దీన్ని ఖండించకుండా మౌనంగా ఉండే వైఖరి వీరు కూడా మోడీకి వంతెనపాడుతున్నారని తేటతెల్లంగా తెలుస్తోందని స్పష్టం చేశారు. ఏకపక్షంగా తను ఓడిపోతున్నాననే దురాలోచన నుంచి పుట్టిన దుర్మార్గమైన ప్రాలాపన ప్రధానమంత్రి చేయడం చాలా శోచనీయం అన్నారు. ఇప్పటివరకు భారతదేశ చరిత్రలో ఇటువంటి వ్యాఖ్యలు చేసిన ప్రధానిని మనం చూడలేదని, మతాన్ని, దేవుణ్ణి ఉపయోగించుకొని ఓట్లు సంపాదించాలనే ఉద్దేశాన్ని ప్రజలందరూ చూస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించి, ఆ మూలంగా ఓట్లు సంపాదించాలే తప్ప ఈడి, ఎలక్షన్ కమిషన్, సిబిఐ లాంటి ప్రభుత్వ సంస్థలను ఉపయోగించుకుని ఎన్నికలలో లబ్ధి పొందాలని చూస్తే భారతదేశ ప్రజానికం ఏమాత్రం సహించరని హెచ్చరించారు. కచ్చితంగా తిప్పికొడతారని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ద్రోహం చేసిన మోడీని ప్రజలు తిరస్కరించాలని సిపిఎం పిలుపునిచ్చింది.

మోడీకి భయపడి వారికి అండగా ఉన్న మూడు పార్టీలకు కూడా బుద్ధి చెప్పవలసిన అవసరం ఉందన్నారు. ప్రజలందరూ ఆలోచించి ఇండియా బ్లాక్‌లో ఉన్న సిపిఎం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కంకి కొడవలి, హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించవలసిందిగా ప్రజలను కోరారు. ఆ తరువాత సత్యవేడు నియోజకవర్గ సిపిఎం పార్టీ, సిఐటియు ఏడు మండలాల నాయకులతో కార్యకర్తలతో ఎన్నికల ప్రచార విధివిధానాల గురించి చర్చించారు. కార్యక్రమంలో సిపిఎం సత్యవేడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బి.జనార్ధన్, సత్యవేడు డివిజన్ కార్యదర్శి ఎం.రమేష్, యువజన సంఘం నాయకుడు టి.మురళి, కే వి పురం మండల కార్యదర్శి ఎన్. నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వారస సామ్రాజ్యాలు

▷▷ ఉమ్మడి జిల్లాలో 10 చోట్ల
▷▷ వారంతా 'శతాధిక' కోటీశ్వరులే
▷▷ కొత్తవారికి చోటెక్కడ..?

రాజకీయం 'సేవ'గా కాకుండా వ్యాపారమయమయ్యింది. గతంలో తండ్రులు ఎంపి, ఎంఎల్ఎలుగా ఉంటే, తనయులు పారిశ్రామికవేత్తలు, కాంట్రాక్టర్లు, కార్పొరేట్లుగా సెటిలయ్యేవారు. ఎపుడైతే రాజకీయమే వ్యాపారం కావడంతో సమాజంలో గౌరవంతో పాటు, వేలాది కోట్ల సంపాదన సులభతరం కావడంతో పిల్లలు సైతం రాజకీయ రంగంలోకి దింపేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక, సాధారణ ఎన్నికల్లో దాదాపు ఎనిమిది నియోజకవర్గాల్లో రాజకీయ వారసులుగా బరిలో దిగడం గమనార్హం. ఒకప్పుడు రాచరిక వ్యవస్థలో వారసత్వం ఉండేది. ఇపుడు రాజకీయంలోనూ అది కొనసాగుతోంది. ఏదిఏమైనా దశాబ్దాలుగా రాజకీయ వారసత్వం కొనసాగుతుండడంతో కొత్తవారికి చోటు లేకుండా పోతోంది. ఇక సామాన్యులు రాజకీయాల్లో పోటీ చేసే పరిస్థితే లేదు.

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతి జిల్లాలో ఏడు నియోజకవర్గాలున్నాయి. ఇందులో మూడు రిజర్వు, నాలుగు జనరల్‌గా ఉన్నాయి. తిరుపతి పార్లమెంట్ స్థానం రిజర్వుడ్. శ్రీకాళహస్తి, వెంకటగిరి, సూళ్లూరుపేట, తిరుపతి, చంద్రగిరిల్లో రాజకీయ వారసులు ఈసారి పోటీ చేస్తున్నారు. అలాగే చిత్తూరు జిల్లాలోనూ ఏడు నియోజకవర్గాలున్నాయి. ఇందులో జీడీనెల్లూరు, పూతలపట్టు రిజర్వుడ్. చిత్తూరు పార్లమెంట్ రిజర్వుడ్‌గా ఉన్నాయి. ఈ జిల్లాలో నగిరి, జీడీనెల్లూరు, పుంగనూరు, పలమనేరుల్లో రాజకీయ వారసులుగా ఉన్నారు. రాజంపేట ఎంపి అభ్యర్థిగా బరిలో ఉన్న పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి కూడా రాజకీయ వారసుడే. ఆయనకు చిత్తూరు జిల్లాలో పుంగనూరు మండల ఓటర్లు ఉన్నారు.

శ్రీకాళహస్తిలో మాజీ మంత్రి బొజ్జల గోపాలక్రిష్ణారెడ్డి తండ్రి గంగ సుబ్బరామిరెడ్డి 1967లో 'స్వతంత్ర' అభ్యర్థిగా గెలుపొందారు. కొడుకు బొజ్జల గోపాలక్రిష్ణారెడ్డి 1989లో రాజకీయ ప్రవేశం చేసి నాలుగుసార్లు ఎంఎల్ఎగా కొనసాగారు. రెండు దఫాలు రాష్ట్ర మంత్రిగా ఉన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ఆయన కొడుకు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి బరిలో ఉన్నారు.

వెంకటగిరి నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి పెద్ద కుమారుడు రాంకుమార్‌రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రస్తుతం బరిలో ఉన్నారు. 1990-92 మధ్యలో ఆంధ్రప్రదేశ్ 11వ ముఖ్యమంత్రిగా నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి ఉన్నారు. 2004లో ఆయన సతీమణి నేదురుమల్లి రాజ్యలక్ష్మి వైఎస్ఆర్ క్యాబినెట్‌లో ఉన్నత విద్యాశాఖా మంత్రిగా పనిచేశారు. ప్రసుత్తం రాంకుమార్‌రెడ్డి పోటీ చేస్తున్నారు.

సూళ్లూరుపేటలో మాజీ ఎంపి నెలవల సుబ్రమణ్యం కుమార్తె నెలవల విజయశ్రీ పోటీ చేస్తున్నారు. 1996-98 మధ్యలో తిరుపతి పార్లమెంట్ సభ్యులుగా నెలవల సుబ్రమణ్యం ఉన్నారు. 2004లో సూళ్లూరుపేట ఎంఎల్ఎగా కాంగ్రెస్ నుంచి గెలిచారు. 2019లో టిడిపి తీర్థం పుచ్చుకున్న నెలవల ఈ ఎన్నికల్లో కూతురు విజయశ్రీని టిడిపి తరపున అభ్యర్థిగా నిలబెట్టారు.

తిరుపతిలో టిటిడి ఛైర్మన్ భూ మన కరుణాకర్‌రెడ్డి వారసు డు భూ మన అభినయ్‌రెడ్డి ఈసారి ఎన్నిక ల్లో వారసునిగా అరంగేట్రం చేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించి ఎంఎల్ఎగా గెలిచి రాజీనామా చేసిన అనంతరం 2012లో ఉప ఎన్నిక వచ్చింది. భూమన కరుణాకర్‌రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ తరపున బరిలో నిలిచి ఎంఎల్ఎ గా గెలుపొం దారు. 2019లో తిరిగి ఎంఎల్ఎగా గెలిచారు. ప్రస్తుతం డిప్యూటీ మేయర్‌గా ఉన్న భూమన అభినయ్‌రెడ్డి బరిలో ఉన్నారు.

చంద్రగిరి ఎంఎల్ఎచెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పెద్ద కుమారుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వైసిపి తరపున బరిలో ఉన్నారు. తండ్రి 2014, 2019లో వరుసగా విజయం సాధించారు. తుడా ఛైర్మన్ అయ్యారు. టిటిడి బోర్డు మెంబర్‌గానూ ఉన్నారు. ప్రభుత్వ విప్‌గా ఉన్నారు. వీటన్నింటికంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి నమ్మినబంటుగా ఉన్నాడు. ప్రస్తుతం ఆయన ఒంగోలు ఎంపి అభ్యర్థిగా వలసెళ్లారు. అతని కుమారుడు చంద్రగిరి నుంచి పోటీ చేస్తున్నారు.

1983లో లెక్చరర్‌గా ఉన్న గాలి ముద్దుకృష్ణమనాయుడు ఎన్టీఆర్ ప్రభంజనంలో పుత్తూరు ఎంఎల్ఎగా గెలుపొందారు. ఆ తరువాత వరుసగా రెండుసార్లు గెలిచారు. విద్యాశాఖ, అటవీ మంత్రిగానూ ఉన్నారు. 2009లో నగరి నుంచి పోటీచేసి ఎంఎల్ఎగా గెలుపొందారు. 2014లో ఓడిపోవడంతో 2015లో 'స్థానిక' కోటాలో ఎంఎల్సి అయ్యారు. అనారోగ్యంతో మృతిచెందారు. ఆ పదవిని ఆయన సతీమణి గాలి సరస్వతికి ఇచ్చారు. ప్రస్తుతం ఆయన తనయుడు గాలి భానుప్రకాష్‌నాయుడు 2019లోనూ, 2024లోనూ రోజాపై టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

జీడీనెల్లూరులో 2004లో సత్యవేడు ఎంఎల్ఎగా కళత్తూరు నారాయణస్వామి గెలుపొందారు. 2009లో సొంత నియోజకవర్గమైన జీడీనెల్లూరు నుంచి పోటీచేసి గెలుపొందారు. 2014, 2019లోనూ వరుసగా ఎంఎల్ఎగా గెలుపొందారు. డిప్యూటీ సిఎంగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన కుమార్తె కళత్తూరు కృపాలక్ష్మి జీడీ నెల్లూరు నుంచి వైసిపి తరపున బరిలో ఉన్నారు.

పుంగనూరు నియోజకవర్గంలో మాజీ ఎంఎల్ఎ చల్లా ప్రభాకర్‌రెడ్డి తనయుడు చల్లా రామచంద్రారెడ్డి టిడిపి అభ్యర్థిగా ప్రస్తుతం పోటీలో ఉన్నారు. 1983, 1985ల్లో చల్లా ప్రభాకర్‌రెడ్డి పీలేరు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. టిటిడి బోర్డు మాజీసభ్యునిగా ఉన్నారు.

ఇదే నియోజకవర్గంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎనిమదిసార్లు హ్యాట్రిక్ సాధించి ఎంఎల్ఎగా గెలుపొంది, మంత్రిగానూ ఉన్నారు. వైఎస్ఆర్, రోశయ్య, జగన్మోహన్‌రెడ్డి క్యాబినెట్‌లో సుదీర్ఘకాలం పాటు ఉన్నారు. ప్రస్తుతం పుంగనూరు నుంచి వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఆయన తనయుడు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి రాజంపేట ఎంపి అభ్యర్థిగా ఉన్నారు. రెండుసార్లు ఇప్పటికి ఎంపిగా గెలుపొందారు.

నూతనకాల్వ రామకృష్ణారెడ్డిది పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి వాస్తవ్యుడు. 1996, 1998-1999, 1999-2004 వరకూ చిత్తూరు పార్లమెంట్‌సభ్యులుగా ఉన్నారు. పుంగనూరు ఎంఎల్ఎగానూ ఉన్నారు. ఆయన తనయుడు ఎన్.అమరనాథరెడ్డి సర్పంచిగా అరంగేట్రం చేసి 1996లో ఎంఎల్ఎగా గెలుపొందారు. 2004, 2009, 2014లో పలమనేరు ఎంఎల్ఎగా ఉన్నారు. పరాశ్రమల శాఖ మంత్రిగా టిడిపి క్యాబినెట్‌లో ఉన్నారు. ప్రస్తుతం పలమనేరు టిడిపి అభ్యర్థిగా బరిలో ఉన్నారు.

పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి

చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

అమరనాథ్‌రెడ్డి

భూమన అభినయ్‌రెడ్డి

బొజ్జల సుధీర్‌రెడ్డి

గాలి భాను ప్రకాష్‌రెడ్డి

నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

కృపాలక్ష్మి

నెలవల విజయశ్రీ

చల్లా రామచంద్రారెడ్డి

మా తాతయ్యలను గెలిపించండి

● **ఓటర్లుకు మనవడి పిలుపు**

ప్రజాశక్తి-సోమల: పెద్దిరెడ్డి ఇంట ముగ్గురు అభ్యర్థులు సార్వత్రిక ఎన్నికల బరిలో దిగారు. రామచంద్రారెడ్డి, మిథున్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డిలు, అదేవిధంగా అనంతపురంలో అనంత వెంకటరామిరెడ్డి కూడా పోటీలో ఉన్నారు. వారందరి తరపునా కలిపి సోషల్ మీడియా కేంద్రం చేసుకొని పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి తనయుడు వేదాంత్‌రెడ్డి తన తాతయ్యలు, పెద్దనాన్నకు ఓటేసి గెలిపించాలంటూ వీడియో పోస్ట్ చేశాడు. ఆ వీడియో అంతటా వైరల్‌గా మరింది.



వైసీపీ ఇంటింట ప్రచారం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని పాతగుంటలో వైసీపీ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. సంక్షేమ ఫలాలు కొనసాగాలంటే మళ్లీ వైసీపీ ప్రభుత్వమే అధికారంలోకి రావాలని వివరించారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పద్మనాభరెడ్డి, ధనంజయల్ రెడ్డి, ముని కృష్ణారెడ్డి, సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపీటీసీ సభ్యులు రోసి రెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: నమ్మకానికి కేరాఫ్ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తెలు ఇందిరా ప్రియదర్శిని, ప్రతిభాగాంధీ అన్నారు. బుధవారం మండల పరిధిలోని డీఎంపురం పంచాయతీలో ఎంపీపీ లతబాలాజీ, సర్పంచ్ తులసి, ఎంపీటీసీ దనశేఖర్యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ధనంజయవర్మ, కృష్ణయదవ్, ప్రభాకర్రెడ్డి, వెంకటరత్నం, లక్ష్మయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో కృపాలక్ష్మి

జర్నలిస్టుగా పేదల కష్టాలు దగ్గరగా చూశా..

● **గ్రామీణుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తా**
● **ఇంటింటి ప్రచారంలో కలికిరి మురళిమోహన్**

ప్రజాశక్తి-పూతలపట్టు: సుధీర్ఘ కాలం పాటు జర్నలిస్టుగా పేదల కష్టాలు అతి దగ్గరగా చూసిన వాడినని, పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తానని టీడీపీ పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి కలికిరి మురళిమోహన్ అన్నారు. బుధవారం ఆయన పూతలపట్టు పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆశీర్వదించి సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామీణ ప్రాంతాలన్నీ అభివృద్ధి చేస్తానని, ప్రతి ఒక్కరికీ ఆత్మీయుడిగా ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజలందరికీ ఆత్మీయుడిగా ఉంటానని.. ఆశీర్వదించి ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు తనయుడు దగ్గుమళ్ళ సుధాకర్, మండల పార్టీ అధ్యక్షులు దొరబాబుచౌదరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో కలికిరి మురళిమోహన్

అన్నదానం చేస్తున్న ఎంపీపీ సుచిత్ర జయప్రకాష్ నాయుడు

పేదవాడి ఆకలి గుర్తించాలి: మాజీ ఎంపీపీ

ప్రజాశక్తి -చిత్తూరు డెస్క్: పేదవాడి ఆకలిని గుర్తించాలని మాజీ ఎంపీపీ సుచిత్ర జయప్రకాష్ నాయుడు అన్నారు. మండల కేంద్రంలోని మాజీ ఎంపీపీ సుచిత్ర జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదవాడికి ఆకలి విలువ తెలుసునని ఆకలి కడుపును అన్నదానంతో నింపిన వారిని కలకాలం గుర్తుంచు కుంటారన్నారు. ప్రతి ఒక్కరూ అన్నదానం చేసి ఆకలి బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత మనపై వుందన్నారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్ నాయుడు, జనార్దన్ గౌడ్, రాధాకృష్ణన్ నాయుడు, గిరిబాబు, సుదర్శన నాయుడు, హేమచంద్ర నాయుడు, లోకనాథం నాయుడు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్‌పై అవగాహన కల్పిస్తున్న పంచాయతీ కార్యదర్శి జయశంకర్

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

ప్రజాశక్తి -సోమల: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలను సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు సచివాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి జయశంకర్ గ్రామ సభ నిర్వహించి గ్రామస్తులకు పంచాయతీరాజ్ వ్యవస్థ ఆవశ్యకత, ఏర్పాటు ద్వారా ప్రజలకు అందుతున్న సేవల గురించి తెలిపారు. 1992 వ సంవత్సరంలో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేశారని, ఈ సవరణ ద్వారా గ్రామ, జిల్లా స్థాయిలోని పంచాయతీల ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేశారని, 1993, ఏప్రిల్ 24వ తేదీ నుండి అమలులోకి వచ్చిందన్నారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ 2010 ఏప్రిల్ 24వ తేదీన తొలిసారి జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారని తెలిపారు. నేటికీ పంచాయతీల ద్వారా గ్రామ, మండల స్థాయిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు.

ప్రభుత్వ ఆస్పత్రికి ఫ్రిడ్జ్ వితరణ చేస్తున్న దాత

ప్రభుత్వ ఆస్పత్రికి ఫ్రిడ్జ్ వితరణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్: డాక్టర్ సిఆర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె ఆంధ్ర మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు, పట్టణ ప్రముఖ వైద్యురాలు డాక్టర్ రోహిణి గూడూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి బుధవారం ఫ్రిడ్జ్ అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిణి మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం ఆయన పుట్టిన పెనుబల్లిలో నిర్మిస్తున్న రామాలయానికి తన తండ్రి జ్ఞాపకార్థం 50 వేల రూపాయల చందా ఇచ్చామని తెలిపారు. తన తండ్రి జ్ఞాపకార్థం ఆయన పేరుతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో వాటిని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్దన్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజా, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కంపెనీలో అగ్నిప్రమాదం

రూ.40 లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి - రేణిగుంట : రేణిగుంట మండలం గాజుల మండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రరెడ్డిపాలెం వద్ద నున్న ఓ ప్రైవేట్ వేస్టేజ్ ప్లాస్టిక్ చిప్స్ కటింగ్ కంపెనీ లో బుధవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్లాస్టిక్ వేస్టేజ్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కంపెనీకి పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ఫైర్ కావడంతో మంటలు చెలరేగాయి. కంపెనీ సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆఫ్ చేయడం తెలియక ఫైర్ ఇంజిన్ వారికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజిన్ సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్ ఆఫ్ చేసే లోపే కంపెనీలోకి మంటలు భారీగా వ్యాపించాయి. మంటలను ఫైర్ ఇంజిన్ సిబ్బంది అదుపు చేసే ప్రయత్నం చేశారు. ప్లాస్టిక్ కావడంతో మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడుతూ దట్టమైన పొగతో మంటలు భారీగా వ్యాపించాయి. మరో రెండు ఫైర్ ఇంజన్లు అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు. కంపెనీలోని ప్లాస్టిక్ పరికరాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు 30 నుంచి నుంచి 40 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం సంభవించి ఉండొచ్చని తెలిపారు. తెల్లవారు జామున నుండి మూడు ఫైర్ ఇంజిన్లు 20 మంది ఫైర్ సిబ్బంది కష్టపడి మంటలను అదుపు చేస్తున్నారు. సమాచారం అందుకున్న గాజులమండ్యం సిఐ సుబ్బరాయుడు, ఎస్ఐ సునీల్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. మంటలకు గల కారణాలు తెలియాల్సి వుంది.

వేస్టేజ్ ప్లాస్టిక్ చిప్స్ కంపెనీ అగ్ని ప్రమాదంలో వ్యాపించిన మంటలు

స్పందించిన సర్పంచ్

- బోరు మోటారుకు మరమ్మతులు
- 'శుద్ధ జలం' ప్లాంట్‌కు నీటి సరఫరా

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల స్వయంభీశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న శుద్ధ జల కేంద్రానికి నీటి సరఫరా బోరు మోటారు మరమ్మతులకు గురయింది. దీంతో ఐదు రోజులుగా ఈ ప్రాంత ప్రజలు శుద్ధ జలం కోసం నిరీక్షించారు. ఈ నేపథ్యంలో 'ప్రజాశక్తి'లో శుద్ధ జలం కోసం ప్రజల నిరీక్షణ అన్న వార్తను ప్రచురితమైంది. సర్పంచి రాజేశ్వరమ్మ స్పందించి పంచాయతీ కార్యదర్శి సుధాకర్ కుమార్, ఎంపిటిసి భర్త వరదం వెంకటరమణ, తదితరులతో కలిసి బోరు మోటారుకు మరమ్మతులు చేయించారు. బుధవారం బోరును బావిలో దింపి తాగు నీటిని సరఫరా చేశారు. దీంతో శుద్ధ జలానికి నీరు సరఫరా కావడంతో వాటర్ ప్లాంట్‌లో నీటిని శుద్ధి చేసి ప్రజల కు అందించారు. దీంతో ఈ ప్రాంత ప్రజలు ప్రజాశక్తికి అభి నందనలు తెలిపారు.

తాగునీటి ప్లాంట్‌కు మరమ్మతులు చేసిన దృశ్యం

చెక్కును అందిస్తున్న కాస్ అసోసియేషన్ నిర్వాహకులు

పాస్ మనోవికాస్‌కు కాస్ విరాళం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతిలోని పాస్ మనోవికాస్ సేవాసంస్థ 24వ వార్షికోత్సవం సందర్భంగా కమ్మవారి అభ్యుదయ సంక్షేమ సంఘం(కాస్) ప్రతినిధులు ప్రత్యేక ప్రతిభావంతులైన పిల్లలకు10,116 రూపాయలను విరాళంగా అందించి తమ దాతృత్వం చాటుకున్నారు. కాస్ అధ్యక్షులు పురంధర నాయుడు మాట్లాడుతూ ఇంతమంది మనోవైకల్యం కలిగిన చిన్నారులను చేరదీసి సంరక్షిస్తున్న మురళీకృష్ణకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానన్నారు. ఇకపై ప్రతి ఏడూ పదివేల రూపాయల విరాళాన్ని అందిస్తామని ప్రకటించారు. రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల రూ.10,116 చెక్కును పాస్ మనోవికాస్ నిర్వాహకులు మురళీకృష్ణకు అందించారు. ఈ కార్యక్రమంలో కాస్ కార్యనిర్వాహక కార్యదర్శి వేమూరి జయరాం ప్రసాద్, సభ్యులు జయచంద్ర నాయుడు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభానికి అల్లుకున్న తీగలు

పొంచి ఉన్న ప్రమాదం

- అధికారుల నిర్లక్ష్యం- భయాందోళనలో ప్రజలు

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలంలోని కంభంపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న దాసర్లపల్లి వీధుల్లో విద్యుత్ స్తంభాల్లో24 గంటలూ ఎల్ఈడి లైట్లు వెలుగుతూ దర్శన మిస్తున్నాయి. అంతే కాకుండా విద్యుత్ స్తంభం నుండి విద్యుత్ లైన్‌లకు పిచ్చి మొక్కలు అల్లుకుని ప్రమాదకరంగా మారాయి. ఈ పిచ్చి మొక్కల తాకితే ప్రమాదం ముంచుకొస్తోంది. ఏ సమయంలో ఏమి జరుగుతుందోనని గ్రామస్తులు భయాందోళన గురవుతున్నారు. స్థానిక లైన్‌మ్యాన్‌కు గ్రామస్తులు తెలిపినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీనిపై స్థానిక ఏఈ హేమచంద్రుడు వారిని విచారణ కోరగా త్వరలోనే తమ సిబ్బంది ద్వారా మొక్కలను తొలగించి ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

తాళమ్మ ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణ శివారు ప్రాంతంలో వెలసిన శ్రీ తాళమ్మ అమ్మవారి ఆలయ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం నిర్వహించారు. తాళమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడిగా చిట్టెం శ్రీనివాసులు గౌడ్, ఉపాధ్యక్షుడిగా మూలం మస్తానయ్య, కార్యదర్శిగా మురళి, కోశాధికారిగా కమ్మిటి రఘురాం, జాయింట్ సెక్రటరీగా అన్నం మురళి, సభ్యులుగా చిరంజీవి, కోసూరు శ్రీనివాసులు, మూలం గిరి, ఉప్పల సిద్ధయ్య, మారుబోయిన సుబ్బారావు, రావుల సుబ్బారావు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు వారిని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న వైసిపి జిల్లా అధికార ప్రతినిధి , గౌడ సంఘం నాయకులు నాశిన నాగులు మాట్లాడుతూ ఈ తాళమ్మ అమ్మవారి దేవాలయం ఎంతో చరిత్ర కలిగిన పురాతన ఆలయం అన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న తాళమ్మ ఆలయ కమిటీ సభ్యులు

ఘనంగా 'అన్నమాచార్య' వార్షిక క్రీడా దినోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి-కరకంబాడి మార్గంలోని శ్రీ అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో వార్షిక క్రీడా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్వీయూ రిజిస్ట్రారు ప్రొఫెసర్ హుస్సేన్, ఆర్ అండ్ బి రెజిమెంట్ కల్నల్ ప్రకాష్ కుమార్ అతిథులుగా హాజరై విద్యార్థులకు పలు రంగాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించేందుకు క్రీడలు, ఆటలు అలవాటు చేసుకోవాలన్నారు. ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ బిటెక్ విద్యార్థులకు దేశ త్రివిధ దళాల సేవలను, ఆఫీసర్ కెరియర్ ను ఛాయిస్‌గా విద్యార్థులు ఎంచుకోవాలన్నారు. అన్నమా చార్య సంస్థ వ్యవ స్థాపకులు డాక్టర్ గంగిరెడ్డి మాట్లాడుతూ వివిధ టోర్నమెంట్‌లలో పాల్గొన్న వారందరికీ, రాష్ట్ర స్థాయి మీట్ అయిన 'ఆడుదాం ఆంధ్ర'లో అత్యుత్తమ విజయాన్ని సాధించిన శ్రీలేఖను, సాధకులను అభినందించారు. ఈ వార్షిక క్రీడా దినోత్సవంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి నాథముని రెడ్డి, విభాగాధిపతులు, అధ్యాపకులు, స్పోర్ట్స్ కమిటీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, షీల్డ్‌లు అందిస్తున్న ముఖ్య అతిథులు

మాట్లాడుతున్న వెంకటగిరి వైసిపి అసెంబ్లీ అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

నామినేషన్‌ను విజయవంతం చేయాలి

- నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - వెంకటగిరి: మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ వేస్తున్నానని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు, వెంకటగిరి నియోజక వర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కోరారు. స్థానిక ఆయన స్వగృహంలోని ఎన్‌జెఆర్ భవన్‌లో నామినేషన్ ప్రక్రియపై నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి వెంకటగిరి నియోజకవర్గంలో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. వెంకటగిరి నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే వైసిపి విజయం అవసరమని పేర్కొన్నారు. గురువారం ఉదయం 9 గంటలకు స్థానిక నేదురుమల్లి బంగ్లా నుంచి భారీ ర్యాలీగా, క్రాస్ రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా ఎన్‌జెఆర్ సర్కిల్‌లోని మాజీ సీఎం నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసిన తర్వాత మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయబోతున్నామన్నారు. ఈ సమావేశంలో ఎస్‌విబిసి ఛైర్మన్ డాక్టర్ వి బి సాయికృష్ణ యాచేంద్ర , రాజా కుటుంబీకులు సర్వజ్ఞ కుమారా యాచేంద్ర, డాక్టర్ బులిగల మస్తాన్ యాదవ్, కలిమిలి రాంప్రసాద్ రెడ్డి, వెంకటగిరి, వెంకటగిరి రూరల్, డక్కిలి, రాపూరు, కలువాయి, సైదాపురం మండలాలకు చెందిన క్రియా శీలక నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వైసిపి మండల స్థాయి బూత్ కమిటీ సమావేశం

మాట్లాడుతున్న వైసిపి అభ్యర్థి నూకతోటి రాజేష్

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: సత్యవేడు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ అధ్యక్షతన కెవిబి పురం మండలంలోని దేశూరివారి కండ్రిగలో రామకృష్ణారెడ్డి నివాసంలో ఆ పార్టీ మండల స్థాయి బూత్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హిస్టరీ అకాడమీ డైరెక్టర్ గవర్ల కృష్ణయ్య మాట్లాడుతూ కెవిబి పురం మండలంలో ప్రతి బూత్‌లోనూ మన కార్యకర్తలు కష్టపడి మెజార్టీ వచ్చేలా చూడా లన్నారు. ప్రతి పంచాయతీ లోనూ జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. నగదు బదిలీ ద్వారా ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకం సొమ్మును జమ చేశామన్నారు. ఈ విషయాన్ని ప్రతి గ్రామంలో గడపకు వెళ్లి ఓటర్లకు గుర్తు గుర్తు చేయాలని తమను గెలిపించాలని కోరారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ మాట్లాడుతూ తన తల్లి కుతూహలమ్మ ఆశయాలకు అనుగుణంగా, మంత్రి పెద్దిరెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చంద్ర ప్రకాష్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి ఎంపీపీ, జెడ్పిటిసి, స్టేట్ డైరెక్టర్లు, సింగల్ విండో ఛైర్మన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు, ఏఎంసీ ఛైర్మన్, వైస్ ఎంపీపీలు, ఏఎంసీ డైరెక్టర్లు, జెసిఎస్ కన్వీనర్, మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు,సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, మండల కోర్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిఎస్‌పి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: నారాయణవనం మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని బుధవారం ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచిపెట్టారు. సత్యవేడు నియోజకవర్గ అభ్యర్థి దానకి అండగా నిలిచి బహుజన్ సమాజ్ పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాగలాపురం మండల అధ్యక్షులు విగ్నేష్, కృష్ణయ్య, మునస్వామి, బహుజన సమాజ్ నాయకులు పాల్గొన్నారు.

గడపగడపకు వైసిపి

ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి - ఓజిలి : సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్యకు అండగా ఉంటూ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వైసిపి మండ లం నాయకులు పేర్కొన్నారు. మండ ల పరిధిలోని రావిపాడు పంచాయతీ లింగారెడ్డిపల్లె గ్రామంలో గడపగడపకు వైసిపిని ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి , జెపిటిసి గుంటమడుగు రవీందర్ రాజు, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా, వైసిపి మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిలివేటి సంజీవయ్యను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మద్దెల గురుమూర్తిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు రాజారాంరెడ్డి , సీనియర్ నాయకులు జరుమల్లి బాబు రెడ్డి ,దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి , ఎంపీటీసీ గుంటమడుగు రఘురామరాజు , యల్లంరాజు ప్రసాద్ రాజు , కొండూరు వెంకట సుబ్బరాజు, కొండూరు వామన రాజు, ఉచ్చూరు హరినాథ్ రెడ్డి, పాకనాటి ప్రవీణ, కుమార్ నాయుడు , భాస్కర్ నాయుడు ,సురేష్ , గోన శీను పాల్గొన్నారు.

నాలుగోసారి టిడిపి అభ్యర్థిగా కురుగొండ్ల నామినేషన్

నామినేషన్ దాఖలు చేస్తున్న కురుగొండ్ల రామకృష్ణ

ప్రజాశక్తి - వెంకటగిరి: వెంకటగిరి నియోజకవర్గ టిడిపి అసెంబ్లీ అభ్యర్థిగా కురుగొండ్ల రామకృష్ణ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక శివాలయం నుండి భారీ ర్యాలీగా కాశిపేట, రాజా వీధి, పాత బస్టాండు మీదుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. ర్యాలీ మధ్యలో పోలేరమ్మను దర్శించుకున్నారు. పెరిమిడి మాజీ సర్పంచ్ నల్లబోతుల మురళి బైక్‌లో వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకా శం మరోసారి కల్పించాలని కోరారు.ఆయన వెంట సతీమణి సింధు, కుమార్తె లక్ష్మీ సాయిప్రియ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిలో పలువురి చేరిక

ర్యాలీగా సాగుతున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి -చిత్తూరు డెస్క్: నగరి మున్సిపల్ పరిధిలో టిడిపికి చెందిన యువత, కొత్త ఓటర్లు సుమారు 250 మంది బుధవారం వైసిపిలో చేరారు. కౌన్సిలర్ బీడీ భాస్కర్ కౌన్సిలర్, నాయకులు కృష్ణ, మగి, నవీన్, ఈశ్వర్, మురళి ఆధ్వర్యంలో టిడిపి యూత్ వైసిపిలో చేరారు వారిలో ప్రముఖంగా సాయి, అప్పు, రంజిత్, తోఫిక్, ఫయాజ్, విక్కీ, ఆది, సాత్విక్, నంద, గుణ, ప్రకాష్, మోహన్ వంటి వారు చేరారు. తొలుత పట్టణ పరిధిలో సిద్ధం జెండాలతో ర్యాలీ నిర్వహించిన వారు మంత్రి నివాస కార్యాల యానికి చేరుకొని పార్టీలో చేరగా మంత్రి పార్టీ కండు వాలు వేసి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ యువతకు విలువ ఇచ్చిన పార్టీ వైసిపి అన్నా రు. బాబు వస్తే జాబు వస్తుందని 2014 ఎన్నిక ల్లో చంద్రబాబు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా ఏమార్చారని ఆపై 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఎంతో మందికి సచివా లయ ఉద్యోగాలు ఇచ్చింద న్నారు. యువకులను క్రీడల్లో ప్రోత్సహిస్తు న్నారన్నారు. 8వ తరగతి నుంచి ట్యాబ్‌లు అందించి ఇంగ్లీష్ మీడియం, సీబీఎస్ ఈ అమలు చేస్తూ యువత కు బంగారు భవిష్యత్తును కల్పిస్తున్నారన్నారు. యువ నాయ కుడైన ముఖ్య మంత్రి యువతకు పెద్దపీట వేశారని, స్థానికంగా మంత్రి తన ట్రస్టు ద్వారా పలువురు యువకులకు విద్యా పరంగా, క్రీడా పరంగా సహకారం అందిస్తు న్నారని తాము అండగా నిలవాల్సిన పార్టీ వైసిపి అని గ్రహించి ఆ పార్టీలో చేరామని తెలిపారు. మంత్రి మాట్లాడుతూ అందరూ ఉత్సాహంగా పనిచేసి తనకు మంచి విజయాన్ని అందించడం తోపాటు జగనన్న ను రెండోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే బిసిల అభివృద్ధి

- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : బీసీలను గౌరవిస్తూ వారికి సమస్యతో స్థానాన్ని ఇచ్చే పార్టీ టిడిపి అని గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ తెలిపారు. గూడూరు టిడిపి కార్యాలయంలో వెందోడు గ్రామానికి చెందిన 50 యాదవ కుటుంబాలు ఆ పార్టీలో చేరారు. గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ యాదవ్ కుటుంబాలు తమ పార్టీలో చేరడంతో ఆ గ్రామంలో టిడిపి ఆధిక్యత కనబరిచే అవకాశం ఉందని పేర్కొ న్నారు. టిడిపి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి వెంకటేశ్వర్లు రాజు , చెంచురామయ్య పాల్గొన్నారు .

శ్రీకాళహస్తిలో ప్రచారం నిర్వహిస్తున్న బొజ్జల సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి: చంద్రబాబు అనుభవంతోనే గాడి తప్పిన ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి సాధ్యపడుతుందని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 19, 27వ వార్డుల పరిధిలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రానికి బాబు అవసరం వుందని పేర్కొన్నారు.

పుత్తూరు టౌన్ : నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తే పార్టీ మిమ్మల్ని గుర్తి స్తుందని నగరి నియోజక వర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. పుత్తూరు మున్సిపాల్టీ వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇటీవల చంద్రబాబు సమక్షంలో పసుపు కండువా కప్పుకున్న డిఎన్.ఏలుమలై ఆధ్వర్యంలో బుధవారంగాలి భాను ప్రకాష్ సమక్షంలో అమ్ములు అనుచరులు వందల మంది టిడిపిలో చేరారు. గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ పవర్‌లూమ్ కార్మికులకు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అధినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి నగిరి పుత్తూరు లో ఉన్న పవర్ లోన్ కార్మికులకు 500 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్లు కరుణాకరన్, టిడిపి జిల్లా చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య, రాష్ట్ర తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్ డిజి ధనపాల్, పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్, బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగం రెడ్డి, జనసేన నగరి నియోజకవర్గ, ఇన్‌ఛార్జి మెరుపుల మహేష్ పాల్గొన్నారు.

సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం అభివృద్ధే తన లక్ష్యమని టిడిపి కూటమి అభ్యర్థి కోనేటి ఆదిమూలం అన్నారు. బుధవారం మండల పరిధిలోని బాలకృష్ణ పురం, సిరుణంబూదురు, కదిరివేడు, మదనంబేడు, రాజుల కండ్రిగ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో మహిళలు స్వాగతం పలికారు.

నేడు పులివర్తి , చెవిరెడ్డి నామినేషన్

ప్రజాశక్తి -రామచంద్రాపురం: చంద్రగిరి నియోజకవర్గ టిడిపి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులు పులివర్తి నాని, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లు గురువారం నామినేషన్లు వేయనున్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శ్రీ మూలస్థానం ఎల్లమ్మ, నాగాలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం చంద్రగిరి టౌన్ క్లాక్ వద్ద బహిరంగ సభ నిర్వహించి, తొండవాడ, పెరుమాళ్ళపల్లి, చెర్లోపల్లి, తుమ్మలగుంట, ఎంఆర్ పల్లి మీదుగా ర్యాలీ నిర్వహించి ఆర్డీవో ఆఫీస్‌లో నామినేషన్ వేయనున్నారు. పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) అగ్రహారం బైపాస్ రోడ్డు నుండి జనంతో ర్యాలీగా అంబేద్కర్ కాలనీ, మజ్జిగ కాలువ, బైరాగి పట్టెడ, అన్నమయ్య సర్కిల్ మీదుగా ఆర్డీవో ఆఫీస్ లో ఉదయం 10 గంటలకు నామినేషన్ వేనున్నట్లు వారు మీడియాకు తెలిపారు. ప్రధాన ఇరు పార్టీలకు చెందిన అభ్యర్థులు ఒకే రోజు నామినేషన్ వేయడం ద్వారా చంద్రగిరి డిఎస్పీ శరత్ రాజ్ కుమార్, గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -రేణిగుంట : శ్రీకాళహస్తి నియోజకవర్గ టిడిపి కూటమి అసెంబ్లీ అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డితోనే మండలాభివృద్ధి సాధ్యమని బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం వేణుగోపాలపురం వడ్డీ మిట్టలో బొజ్జల రిషిత రెడ్డి ఎన్నికల ప్రచారం ఘనంగా నిర్వహించారు. వేణుగోపాలపురానికి చెందిన సుమారు 50 కుటుంబాల వారు స్వచ్ఛందంగా బొజ్జల రిషితా రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. బొజ్జల రిషితా రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితా రెడ్డి మాట్లాడుతూ టిడిపి తోనే రేణిగుంట మండల అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, పట్టణాధ్యక్షుడు మహబూబ్ బాషా, క్లస్టర్ ఇన్‌ఛార్జి పుష్పనాథన్, టిడిపి యువ నాయకుడు ఎంజీ రెడ్డి, మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ, విద్యాసాగర్, టైలర్ నరసింహులు, కొరియర్ రవి, నెల్లూరు సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపిటిసి గజేంద్ర రెడ్డి, దేవళ్ల రమణ, మేరి, బాబు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రగిరిలో పులివర్తి నాని సమక్షంలో టిడిపిలో చేరుతున్న దృశ్యం

రామచంద్రాపురం: తిరుపతి రూరల్ మండలం, మల్లంగుంట పంచాయతీకి చెందిన మాజీ వైస్ ఎంపీపీ పొట్టేలు మునస్వామి యాదవ్, రామకృష్ణ, చలపతి, జయచంద్ర యాదవ్, కపిలముని, ఆదినారాయణ, దాము, మునికృష్ణ యాదవ్, తదితరులు వైసీపీని వీడి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో బుధవారం టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బడి సుధా యాదవ్, ముని కృష్ణారెడ్డి, దిలీప్ యాదవ్, గణపతి నాయుడు పాల్గొన్నారు. చెర్లోపల్లిలో, చిగురువాడలో, చంద్రగిరిలో, ఓటేరు గ్రామాలలో భారీ సంఖ్యలో అధిక సంఖ్యలో టిడిపిలో చేరారు. టిడిపి అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఎస్వియు క్యాంపస్ : తిరుపతి రూరల్ మండలం చిగురువాడ, ముండ్లపూడి వైసీపీ నేతలు ఆ పార్టీ వీడారు. బుధవారం తిరుపతి రూరల్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఆయా పంచాయితీ పరిధిలోని బూత్ లలో పులివర్తి నానికి మెజారిటీ తీసుకువస్తామని కొత్తవారు పేర్కొన్నారు.

టిడిపి నేతలపైనే బైండోవర్ కేసులు ఎందుకు?: కొట్టే హేమంత్ రాయల్

ప్రజాశక్తి - క్యాంపస్ : టిడిపి నేతలపైనే బైండోవర్ కేసులు ఎందుకని కొట్టే హేమంత్ రాయల్ ప్రశ్నించారు. టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ బుధవారం విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి పట్టణంలో టిడిపి నాయకులపై, కార్యకర్తలపై పోలీసులు బైండ్ ఓవర్ కేసు నమోదు చేయడం పిరికిపంద చర్య అని అభివర్ణించారు. టిడిపి నేతపై పోలీసుల తీరుపై టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు కొట్టే హేమంత్ రాయల్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. విద్యార్థి సమస్యల పై నిరుద్యోగ సమస్యల పై ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేసిన కేసుల్లోనూ తనను ఎమ్మార్వో ఆఫీస్ లో ఈరోజు బైండోవర్ చేయడాన్ని

ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. తిరుపతిలో రౌడీయిజం చేసిన గంజాయి లాంటి మత్తు పదార్థాలకు సప్లై చేస్తున్న భూ దందాలు చేస్తున్న వాళ్లపై ఎలాంటి కేసులు లేవన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి

డాక్టర్ రామకృష్ణరావు నామినేషన్

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ రామకృష్ణరావు బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌లో తనకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. జాతీయస్థాయి రాజకీయాలకు కేంద్రంగా ఉన్న గూడూరు నుంచి పోటీచేసే అవకాశం కల్పించిన వైయస్ షర్మిలకు ధన్యవాదాలు తెలియజేశారు. గూడూరు నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కషి చేస్తానని, పట్టణంలో ప్రధాన సమస్యగా ఉన్న తాగునీటి ఎద్దడిపై దష్టి సారిస్తానని తెలిపారు. జరగబోవు ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే అభివద్ధి చేసి చూపిస్తానని అన్నారు.

శివశంకర్ నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శివశంకర్ బుధవారం అట్టహాసంగా భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఆర్‌డిఓ కార్యాలయంకి వెళ్లి నామినేషన్ పత్రాలను ఆర్‌ఓకు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తనకు ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇస్తే తన జీవితం మొత్తం పలమనేరు ప్రజలసేవకే అంకితం చేస్తున్నానని తెలిపారు. నియోజకవర్గంలోని సమస్యలకు ప్రాధాన్యతను ఇచ్చి ప్రజసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. ర్యాలీలో సిపిఎం, సిపిఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

పుంగనూరులో ఏడు నామినేషన్లు

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు శాసనసభ ఎన్నికల్లో ఏడుగురు అభ్యర్థులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధుసూదన్ రెడ్డికి నామినేషన్లు అందజేశారు. బుధవారం స్థానిక ఎన్నికల అధికారి కార్యాలయంలో ఇండియా కూటమి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున జి.మురళీమోహన్, జి.నందకుమార్, కూటమి అభ్యర్థి నామినేషన్ కార్యక్రమంలో పట్టణ సిపిఐ పార్టీ కార్యదర్శి రామమూర్తి, ఎస్‌పి తరపున వి.సురేష్, పిరమిడ్ పార్టీ అభ్యర్థిగా నాగేశ్వరరావు, ఎస్‌డిపిఐ అభ్యర్థిగా కందడి షేక్ అన్వర్ బాషా, స్వతంత్ర అభ్యర్థులుగా గడ్డం రామయ్య, బిళ్ళగోపాల్ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు.

చెట్టు నీడన సేద తీరే..

వేసవిలో వాహనాలకు 'రక్ష'

తిరుపతి ప్రెస్‌క్లబ్ దగ్గర...

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)
మానవ మనుగడ ప్రకృతితో ముడిపడి ఉంటుంది.. అయితే అత్యుత్సాహ ఆలోచనలతో అభివృద్ధి పేరిట ప్రకృతిని నాశనం చేస్తున్నారు. దీంతో పర్యావరణం కలుషితమై భవిష్యత్‌లో మానవ మనుగడే ప్రశ్నార్థకమయ్యే పరిస్థితి లేకపోలేదు. భూతాపాన్ని తగ్గించే చెట్లు రాను రాను మనిషి జీవితం నుండి కనుమరుగవుతున్నాయన్న చేదు నిజం అందరూ అంగీకరించాల్సిందే. నేడు భానుడి ప్రతాపానికి మనిషి విలవిలలాడిపోతున్నాడు. ప్రస్తుతం భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్న నేపథ్యంలో మనిషి రోడ్లపై తిరగాలన్న ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. చెట్లు మానవ మనుగడకు, మనిషి అవసరాలను తీర్చే వాహనాలకు ఎంత అవసరమో ఈ చిత్రం స్పష్టం చేస్తుంది.

బైరాగిపట్టెడను ఆదర్శంగా మార్చుతాం..

ఇండియా కూటమి అభ్యర్థి మురళీ

ప్రజాశక్తి-తిరుపతి సిటి: తిరుపతికే తలమానికంగా, టిటిడి ఉద్యోగులకు నివాసం కోసం కేటాయించిన బైరాగి పట్టెడ, కేశవాయనగుంటలు నేడు చిన్నపాటి వర్షాలకే మురికినీళ్ళ గుంటలుగా మారి పోతున్నాయని, పాలకుల నిర్లక్ష్యం వలన నేడు స్థానికుల స్థితి అగమ్యగోచరంగా వుందని సిపిఐ అసెంబ్లీ అభ్యర్థి పి.మురళి పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి.జనార్ధన్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా కంకి-కొడవలి గుర్తుతో ముద్రించిన ఎర్రటి గొడుగులను చేతబట్టి సిపిఐ, సిపిఎం కార్యకర్తలు వినూత్నపద్ధతిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ అసెంబ్లీ అభ్యర్థి పి.మురళి, పార్టీ నేతలు జనార్ధన్, పెంచలయ్యల దష్టికి స్థానికులు పడే ఇబ్బందులు తీసుకువచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో నిర్మించిన స్టార్మ్ వాటర్ డ్రైనేజ్ నిర్మాణం జరిగినా నేటికీ చిన్నపాటి వర్షానికి ఈ ప్రాంతం జలమయం అయిపోతుందని, కేశవాయనగుంట వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో పిల్లలను బడికి తీసుకుపోవాలంటే నరకయాతనగా ఉందని వాపోయారు. అలాగే చెత్తాచెదారం నిండిపోవడం పారిశుద్ధ్యం కూడా అస్తవ్యస్తంగా ఉందని తెలిపారు. సిపిఐ గెలుపుతోనే బైరాగి పట్టెడలో డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేస్తామని, పద్మావతి పార్కుని సుందరంగా తీర్చిదిద్ది తామని పేర్కొన్నారు. కార్పోరేషన్ లైబ్రరీ సెస్సు వసూలు చేస్తున్నా గ్రంధాలయాలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాన్ని 24గంటలు పనిచేసేటట్లుగా అలాగే రెఫెరల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు కషి చేస్తామని తెలిపారు. జగ్జీవన్ రాం పార్కులో స్థానికులకు ఉచితంగా ప్రవేశం కల్పించి వద్ధులు, పిల్లలు సేదతీరేందుకు, ఆహ్లాదం కల్పించేందుకు కషి చేస్తానన్నారు. భూగర్భ మురుగునీటి వ్యవస్థ మెరుగుపరిచి ఎక్కడ లీకేజీలు లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కంకి కొడవలి గుర్తుకు తనకు ఓటు వేసి అసెంబ్లీకి ఎన్నికయ్యేందుకు ఈ ప్రాంత వాసులు చేయూతనివ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సుబ్రహ్మణ్యం, బుజ్జి, సిపిఐ నగర కార్యవర్గసభ్యులు రాధాకష్ణ, యండి.ప్రసాద్, చలపతి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీరాములు, రామకష్ణ పాల్గొన్నారు.

బిజెపి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తుంది

కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

రాయలచెరువు రోడ్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చింతామోహన్

ప్రజాశక్తి- తిరుపతి సిటి
బిజెపి కేంద్రంలో అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తుందని మాజీ కేంద్ర మంత్రి డాక్టరు చింతామోహన్ విమర్శించారు. ఇండియా కూటమి తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి డాక్టరు చింతామోహన్ బుధవారం తిరుపతిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలకు రిజర్వేషన్ల రద్దవుతాయి. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కుట్రల పట్ల ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు తమ ఓటు హక్కుతో బిజెపికి గుణపాఠం చెప్పాలని సూచించారు. భారతదేశం ఏమైపోతుందోనన్న ఆందోళన అన్ని వర్గాల్లో వ్యక్తమవుతోందన్నారు. కేజ్రీవాల్ అరెస్టుతో బిజెపి పతనం ప్రారంభమైందన్నారు. బిజెపి ప్రతిపక్ష స్థానానికి పరిమితమవుతుందని, యాక్షన్‌లో మోడీ ఘనుడు అన్నారు. అక్కినేని నాగేశ్వరరావు, ఎన్‌టి.రామారావులు కూడా మోడీ యాక్షన్‌లో సరిపోరని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు టిడిపి, వైసిపి మోడీ, అమిత్‌షా జోబులోకి వెళ్లిపోయాయని విమర్శించారు. రాబోవు ఎన్నికలో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులో ఎస్పీ తనిఖీలు

నగరి అంతరాష్ట్ర చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న ఎస్పీ మణికంఠ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరి సబ్ డివిజన్ పరిధిలోని అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులైన పల్లిపట్టు, సత్రవాడ చెక్‌పోస్టులను బుధవారం ఎస్పీ మణికంఠ చందోలు, నగరి అర్బన్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోకి ఎలాంటి అక్రమ మద్యం, నగదు, ప్రలోభాలకు గురిచేసే వస్తువుల రవాణా జరగకుండా అడ్డుకట్ట వేయటమే లక్ష్యంగా పోలీసు అధికారులు, సిబ్బంది చెక్‌పోస్టులలో విధులు నిర్వహించాలన్నారు. వాహన తనిఖీల సమయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఆర్టీసీ బస్సులు, ప్రభుత్వ వాహనాలపై ఎటువంటి అనుమానం కలిగినా తక్షణమే తనిఖీ చేపట్టాలని సూచించారు. ఆధారాలు లేకుండా 50వేలకు మంచి ఎక్కువ నగదును తరలిస్తుంటే వాటిని సీజ్ చేయాలన్నారు. అనంతరం పోలింగ్ బూత్‌లను ఎస్పీ పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేటట్లు విధులు నిర్వహించాలని, ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

పీవీఆర్ సంస్థ ముందస్తు పన్ను చెల్లింపు

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి : పట్టణానికి చెందిన ప్రముఖ పీవీఆర్ గ్రూప్ సంస్థ బుధవారం శ్రీకాళహస్తి పురపాలక సంఘానికి ముందస్తు పన్నులో భాగంగా 8 లక్షలా 70 వేలా 378 రూపాయలను చెల్లించింది. పురపాలక సంఘం అభివద్ధికి తమ వంతు సహకారంలో భాగంగా ముందస్తు పన్ను చెల్లింపు చేశామని గ్రూపు అధినేతలు తెలిపారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా పన్ను చెల్లించడం జరిగిందన్నారు. పతి ఒక్కరూ పాలక సంఘానికి విధిగా పన్నులు చెల్లించి పట్టణ పురోగతికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పివిఆర్ గ్రూప్ డైరెక్టర్స్ మధు, పి. పవార్, సంతోష్ ఎం.పవార్, సిద్ధార్థ జె.పవార్, మహేశ్వర్‌రావు, మునిసిపల్ అధికారి హరి పాల్గొన్నారు.

తిరుపతి ఆర్‌పిఐ అభ్యర్థిగా పి.అంజయ్య

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి ఆర్‌పిఐ అభ్యర్థిగా పి.అంజయ్య బుధవారం నామినేషన్ వేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నందు సిద్ధాంతాన్ని నమ్ముకుని నాలుగు దశాబ్దాలుగా ఉద్యమాలు చేస్తున్నారు. దళితులు, ఆదివాసీల హక్కుల కోసం పోరాడుతున్నారు. నామినేషన్ కార్యక్రమానికి ప్రముఖ కవి రచయిత గొడుగు చింత గోవిందయ్య, మైనార్టీ నాయకులు అమీర్ భాష. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తిరుపతి జిల్లా అధ్యక్షులు ఏ. సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.